ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 22.04.2025 సమయం.07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సౌదీ యువరాజు క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుండి ఆ దేశంలో రెండు రోజుల పాటు పర్యటించనున్నారు.
2. ప్రధానమంత్రి నరేంద్ర మోదిని కలుసుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు.
3. వాతావరణ మార్పులను తగ్గించి, ఆర్థిక వృద్ధిని పెంచడానికి, పెదురు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన 'సేవ్ ఎర్త్ కాన్‌క్లేవ్'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు కొత్తఢిల్లీలో ప్రారంభిస్తారు.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్ కత్తాలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ ను 39 పరుగుల తేడాతో ఓడించింది.

------------------

**PM - SAUDI VISIT**

సౌదీ యువరాజు క్రౌన్ ప్రిన్స్, దేశ ప్రధానమంత్రి మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు నుండి ఆ దేశంలో రెండు

రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు. నరేంద్ర మోదీకి సౌదీ అరేబియాలో ఇది మూడవ పర్యటన. కాగా వాణిజ్యం, ఇంధనం, రక్షణ రంగం, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలలో బలమైన సహకారంతో  పాటు భారత్, సౌదీ అరేబియా మధ్య గల వ్యూహాత్మక భాగస్వామ్యంపై ఈ పర్యటనలో చర్చిస్తారు. సౌదీ అరేబియా తమ ప్రతిష్టాత్మకమైన విజన్ 2030 ఎజెండాను వేగవంతం చేస్తున్నందున, ఈ కీలకమైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన జరుగుతుంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని, విజన్ 2030 పరివర్తన లక్ష్యాలకు అనుగుణంగా కొత్త సహకార మార్గాలను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.

**NSD**

------------------------------

**US VP VANCE-MODI**

ప్రధానమంత్రి నరేంద్ర మోదిని కలుసుకోవడం గౌరవంగా భావిస్తున్నానని అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ అన్నారు. నిన్న తన భారత పర్యటన తొలి రోజే నరేంద్ర మోదీని కలుసుకున్న జెడి వాన్స్... భారత ప్రధానమంత్రిని గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. న్యూఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో తన కుటుంబానికి ఆతిథ్యం ఇచ్చినందుకు వాన్స్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "నా కుటుంబం పట్ల చాలా అభిమానం చూపారని అన్నారు. కాగా రెండు దేశాల మధ్య స్నేహం, సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి జేడీ వ్యాన్స్ సంసిద్ధతను వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------

**VANCE - INDIA VISIT**

అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ నిన్న రాత్రి జైపూర్ చేరుకున్నారు. మూడు రోజుల పాటు జైపూర్‌లో బస చేస్తారు. జైపూర్ పర్యటనలో వాన్స్ కుటుంబం ఆయనతో పాటు ఉంటుంది. ఆయన వెంట భారత సంతతికి చెందిన భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అలాగే అమెరికా ప్రభుత్వ సీనియర్ అధికారులు కూడా ఉన్నారని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. కాగా వాన్స్ ఈ ఉదయం తన కుటుంబంతో కలిసి చారిత్రాత్మకమైన అమెర్ కోటను సందర్శిస్తారు. అక్కడ ఆయనకు సాంప్రదాయ స్వాగతం లభిస్తుంది. ఆయన కోటలో దాదాపు మూడు గంటలు గడుపుతారు. ఈ మధ్యాహ్నం జైపూర్‌లో 'భారత-అమెరికా వాణిజ్య సంబంధాల భవిష్యత్తు' అనే అంశంపై జరిగే వాణిజ్య సదస్సులో వాన్స్ ప్రసంగిస్తారు. రాష్ట్ర గవర్నర్ హరిభావు బాగ్డే, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మతో జేడీ వ్యాన్స్ సమావేశం కానున్నారు.

**NSD**

-----------------------------

**AMIT SHAH-NASC**

వాతావరణ మార్పులను తగ్గించడానికి, ఆర్థిక వృద్ధిని పెంచడానికి వెదురు సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశించిన 'సేవ్ ఎర్త్ కాన్‌క్లేవ్'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు కొత్తఢిల్లీలో ప్రారంభిస్తారు. లాతూర్‌లోని ఫీనిక్స్ ఫౌండేషన్ సంస్థ, భారత ఆహార, వ్యవసాయ మండలి నిర్వహిస్తున్న ఈ సమావేశాన్ని అమిత్ షా ప్రారంభిస్తారని మహారాష్ట్రలో ముఖ్యమంత్రి పర్యావరణం

సుస్థిర అభివృద్ధి టాస్క్ ఫోర్స్ చైర్మన్ పాషా పటేల్ చెప్పారు. దేశవ్యాప్తంగా దాదాపు 1,200 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని భావిస్తున్నారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర పర్యావరణ మంత్రి భూపేంద్ర యాదవ్ కూడా NASC కాంప్లెక్స్‌లో జరిగే సమావేశంలో వేర్వేరు సెషన్లలో ప్రసంగించనున్నారు. వాతావరణ మార్పు, పర్యావరణ అనుకూల ఆవిష్కరణలకు నాయకత్వం వహించిన 15 మంది మార్గదర్శకులకు 2025 ఇండియా సస్టైనబిలిటీ అవార్డులను నిర్వాహకులు ప్రదానం చేస్తారు.

**NSD**

------------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------------

**GUJ-JAYANT CHAUDHARI VISIT**

దేశవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యా సంస్థలు నైపుణ్య శిక్షణను అందించాలని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి కోరారు. గుజరాత్ లోని గాంధీనగర్ పండిట్ దీన్‌దయాళ్ ఎనర్జీ యూనివర్సిటీ (PDEU)లో NSDC-PDEU సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ప్రారంభించిన

తర్వాత మంత్రి మాట్లాడారు. సెమీకండక్టర్ తయారీ, పునరుత్పాదక ఇంధనం, స్మార్ట్ టెక్నాలజీలు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలకు మన దేశ యువతను సంసిద్ధం చేయవలసిన అవసరం ఎంతో ఉందని మంత్రి చెప్పారు.

**బైట్ జయంత్ చౌదరి**

నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (NSDC), PDEU సంయుక్తంగా ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ప్రత్యేక శిక్షణ అందించడానికి అవసరమైన అత్యాధునిక తయారీ సామర్థ్యాలు కలిగిన ప్రయోగశాల ఈ కేంద్రంలో ఉంది. ఈ కేంద్రం సెమీకండక్టర్ తయారీ, పునరుత్పాదక శక్తి, డిజిటల్ ఎడ్జ్, స్మార్ట్ తయారీ వంటి రంగాలలో 40కి పైగా ఆన్‌లైన్, హైబ్రిడ్ కోర్సులను అందిస్తుంది.

**NSD**

-----------------------------

**TRUMP – HARVARD**

బిలియన్ డాలర్ల ప్రతిపాదిత నిధుల కోతలను నిరోధించడానికి ట్రంప్ ప్రభుత్వంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఒక ఫెడరల్ దావా వేసింది. గత వారం ట్రంప్ ప్రభుత్వం ఆందోళనా కార్యక్రమాలను అరికట్టడానికి, కళాశాలలో యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడానికి పెట్టిన డిమాండ్ల జాబితాను తిరస్కరించడంతో పెరిగిన గొడవలో భాగంగా నిన్న ఈ పిటిషన్ దాఖలు చేశారు.. ప్రభుత్వపు ఈ విపరీతపు చర్య పరిణామాలు తీవ్రంగా, దీర్ఘకాలం ఉంటాయని హార్వర్డ్ అధ్యక్షుడు అలాన్ ఎం. గార్బర్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు, అధ్యాపకులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. కళాశాలకు రావల్సిన నిధులను స్తంభింపజేయడంతో ఇప్పటికే పిల్లల క్యాన్సర్,

అల్జీమర్స్ వ్యాధి, పార్కిన్సన్స్ వ్యాధిపై అధ్యయనాలతో సహా కీలకమైన పరిశోధనలకు నష్టం కలిగిందని చెప్పారు. కాగా ఈ దావాపై అధ్యక్ష భవనం ఇంకా స్పందించలేదు.

**NSD**

-----------------------------

**NADDA LIVER HEALTH PLEDGE**

కాలేయ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ప్రజలకు పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో నిన్న తమ మంత్రిత్వ శాఖ నిర్వహించిన కాలేయ ఆరోగ్య ప్రతిజ్ఞ కార్యక్రమం"ఆరోగ్య శిబిరంలో మాట్లాడుతూ మంత్రి ఈ విషయం చెప్పారు. శరీరానికి కాలేయ ఆరోగ్య ప్రాముఖ్యత ఎంతో ఉందని అన్నారు. కాలేయం ఆరోగ్యం సరిగా లేకుంటే గుండె జబ్బులు, మధుమేహం, రక్తపోటు లేదా క్యాన్సర్‌కు కూడా దారితీస్తుందని ఆయన తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అవలంబించడం ద్వారా దీనిని నివారించవచ్చు అని అన్నారు.

**బైట్ జగత్ ప్రకాష్ నడ్డా**

**NSD**

-----------------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ,విదేశాల ప్రజలతోపంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈనెల 27వ తేదిన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యేరేడియో కార్యక్రమంలో 121వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి,దూరదర్శన్మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారంఅవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగుఅనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

------------------------------

**RAHUL LETTER**

రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి స్వర్గీయ రోహిత్ వేముల, ఇంకా లక్షలాదిమంది ఎదుర్కొంటున్న కుల వివక్ష కష్టాలను రూపుమాపేందుకు రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధి – తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్నప్తి చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ - పాఠశాలలో కుల వివక్షను, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారని, ఈనాడు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక వర్గాల వారు రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో రాహుల్ గాంధి పేర్కొన్నారు. 2016 జనవరిలో విద్యార్థిగా హైదరాబాద్ యూనివర్సిటీలో చదువుతున్న రోహిత్ వేముల కుల

వివక్షను ఎదుర్కొని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెల్సిందే. అతని మరణం నేపథ్యంలో విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో చేసిన డిమాండ్లలో ఈ చట్టం ఒకటిగా వుంది.

**NSD**

-----------------------------

**NEW NT. IPL**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా నిన్న రాత్రి కోల్ కత్తాలో జరిగిన మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ ను 39 పరుగుల తేడాతో ఓడించింది. 199 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 159 పరుగులు చేసి ఓడిపోయింది.

కాగా ఈ రోజు లక్నోలోని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఎకానా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

-----------------------------

**VISHNU::HK MP-II**

**22.04.2025**

**PM - SAUDI VISIT**

Prime Minister Narendra Modi is set to embark on a two-day official visit to Saudi Arabia from today, at the invitation of Crown Prince and Prime Minister Mohammed bin Salman. This marks his third visit to the country. This visit underscores the deepening strategic partnership between India and Saudi Arabia, marked by robust cooperation in trade, energy, defense,

and people-to-people ties. Prime Minister' trip comes at a Crucial moment as Saudi Arabia accelerates its ambitious Vision 2030 agenda, a comprehensive national strategy launched in 2016 to diversify the Kingdom's economy, empower its citizens, and position Saudi Arabia as a global leader in innovation, sustainability, and inclusive growth The visit is expected to further strengthen bilateral relations and facilitate new avenues of collaboration aligned with the transformative goals of Vision 2030, with India's global advocacy on gender equality.

**(V/C- VINOD KUMAR)**

***"The Kingdom of Saudi Arabia has implemented transformative changes in recent years, dismantling long-standing barriers for women. Legal reforms have lifted the driving ban, reduced male guardianship requirements, and introduced anti-harassment legislation. These changes have empowered Saudi women with significantly greater personal autonomy and legal protections.***

***Now Let's hear from Dr Kavitha, a member of the Indian Diaspora who is working as an assistant professor at Jeddah.***

**(S/B-DR KAVITHA)**

***The economic impact of these reforms is already evident. Female workforce participation in Saudi Arabia has increased dramatically from 23.2 percent in 2016 to over 36.2 percent by 2025 exceeding the government's original Vision 2030 targets. Women now own approximately 45 percent of small and medium enterprises in the Kingdom, marking a substantial shift in the business landscape.***

***Now Let's hear from Lamha Hamsa who is working as a Marketing Manager a dates Factory in Jeddah.***

**(S/B-MS LAMHA HAMSA)**

***Saudi women are increasingly visible in previously male-dominated sectors, with over 3,500 now employed in the justice system as lawyers and legal representatives. Leadership positions in healthcare, hospitality, and business are similarly seeing growing female representation, supported by government initiatives designed to remove employment barriers and promote entrepreneurship opportunities for women."***

India's contribution to this partnership stems from its position as a global advocate for gender equality. During its G20 presidency, India

successfully rallied member countries, including Saudi Arabia, to commit to reducing the gender gap in labor force participation by 25 percent by 2025. This commitment focuses on financial inclusion, education, healthcare access, and leadership development for women.

Knowledge sharing between the two nations has proven particularly valuable, with India's experiences in promoting women's entrepreneurship and digital inclusion informing Saudi Arabia's ongoing reforms in sectors like healthcare and education.Through this partnership, both nations are positioning themselves as regional leaders in gender equality, with potential ripple effects across South Asia and the Gulf region.

**<><><> CB/VINOD KUMAR/DUBAI/MAIL/0401 HRS**

**SANJIO : MEENU EP-I 21.04.2025**

**GUJ-JAYANT CHAUDHARI VISIT**

Union Minister of State for Skill Development, Jayant Chaudhary, urged educational institutions across the country to align skill training with the evolving needs of industry. The Minister was speaking after inaugurating the NSDC-PDEU Centre of Excellence at Pandit Deendayal Energy University (PDEU) in Gandhinagar.

The Minister highlighted the importance of preparing India’s youth for emerging sectors such as semiconductor manufacturing, renewable energy, and smart technologies.

**S/B- JAYANT CHAUDHARI**

The Centre of Excellence (CoE) which has been jointly set up by National Skill Development Corporation (NSDC) and PDEU will be equipped with a laboratory with state-of-the-art manufacturing capabilities to provide specialized training. The centre will offer over 40 online and hybrid courses in areas such as semiconductor manufacturing, renewable and non-renewable energy, digital edge, smart manufacturing.

**<>Aparna Khunt/Akashvani News/Ahmedabad/MAIL/1929 HRS**

**SANJIO EP-I 21.04.2021**

**NADDA LIVER HEALTH PLEDGE**

Union Health Minister Jagat Prakash Nadda today called upon the people to adopt the pledge for taking care of liver health, get it checked regularly, and embrace a healthy lifestyle. The Minister said this while addressing the “Liver Health Pledge Ceremony” at a Health Camp organized by the Ministry in New Delhi. Underlining the importance of Liver health, Mr Nadda said that if the liver is not healthy, the entire body suffers. He added that poor liver health can lead to heart disease, diabetes, hypertension, or even Cancer. Mr Nadda also raised the risk of fatty liver disease and said it is preventable and even reversible through the adoption of a healthy lifestyle and healthy food-habits.

**[ SB - Jagat Prakash Nadda -**

**<https://x.com/ANI/status/1914178232745632075> ]**

At the camp, Mr Nadda led the participants to pledge for making informed food choices, leading healthier lifestyle, reducing edible oil intake by at least 10 percent and spread awareness about fighting obesity. He was accompanied by Minister of State for Health and Family Welfare, Anupriya Patel. This year’s World Liver Day theme is Food is Medicine, emphasizing the critical connection between nutrition and liver health.

**<><>ADARSH/1932**

JEETENDRA NP-II 21.04.2025

**NEW NT. IPL**

In IPL T20 Cricket, Shubman Gill-led Gujarat Titans(GT) defeated Kolkata Knight Riders by 39 runs to register their sixth win of the Indian Premier League (IPL) 2025 at Eden Gardens in Kolkata tonight. Chasing a target of 199 runs, Kolkata Knight Riders ended up at 159 for eight in the stipulated twenty overs with Ajinkya Rahane scoring a half-century. For Gujarat Titans, Prasidh Krishna and Rashid Khan scalped two wickets, while Mohammed Siraj, Ishant Sharma, Washington Sundar and Ravisrinivasan Sai Kishore took a wicket each. Earlier, Kolkata Knight Riders won the toss and elected to field first. Batting first, Gujarat Titans posted 198 for 3 in the stipulated 20 overs with skipper Shubman Gill scored 90 runs while Sai Sudharsan made 52 runs. Shubman Gill was declared Player of the Match. For Kolkata Knight Riders, Vaibhav Arora, Harshit Rana and Andre Russell took a wicket each. With the result, Gujarat Titans have gone to the top of the table with 12 points, and KKR at seventh place with six points.

Tomorrow, Lucknow Super Giants will face Delhi Capitals at the Bharat Ratna Shri Atal Bihari Vajpayee Ekana Cricket Stadium in Lucknow. The match will begin at 7:30pm.
CRICBUZZ/0051HRS

**JEETENDRA NP-I 21.04.2025**
**AMIT SHAH-NASC**

Union Home Minister Amit Shah will inaugurate the 'Save Earth Conclave' at NASC Complex in New Delhi tomorrow to explore the potential of bamboo to mitigate climate change and drive economic growth. Pasha Patel, the chairman of the Chief Minister's Task Force for Environment and Sustainable Development in Maharashtra, said that Mr.Shah would inaugurate the conclave, which is being organised by Phoenix Foundation Sanstha, Latur, and the Indian Chamber of Food and Agriculture. Nearly 1,200 delegates from across the country are expected to attend the conclave. Union Road Transport and Highways Minister Nitin Gadkari and Union Environment Minister Bhupendra Yadav are also scheduled to address separate sessions at the day-long conclave at the NASC Complex tomorrow. The organisers will also give away the India Sustainability Awards 2025 to 15 pioneers, who have led transformative change in climate action and green innovation.
**PTI/0133HRS**

JEETENDRA NP-I 21.04.2025
**US VP VANCE-MODI**

United States Vice President JD Vance has said it was an honour to meet Prime Minister Narendra Modi and called the Prime Minister a great leader on the first day of his India visit. Vance also expressed gratitude for hosting his family at the PM's residence in New Delhi and said that PM Modi was "incredibly kind to my family." He further expressed willingness to strengthen friendship and cooperation between the two countries.
ANI/0246HRS

**VISHNU::HK MP-I 22.04.2025**
**VANCE - INDIA VISIT**

US Vice President JD Vance has reached Jaipur last night. Vice President Vance will stay in Jaipur for three days. Mr. Vance's family will accompany him during his Jaipur visit. This includes his Indian-origin wife

Usha Vance and three children. Along with this, senior officials of the US administration will also be present. More from our correspondent:

**(V/C- JITENDRA DWIVEDI)**

***"Mr. Vance will visit the historic Amer Fort with his family this morning, where he will be welcomed in traditional culture. He will spend about three hours in the fort. Mr. Vance will address the Business Summit on 'future of India-US trade relations' in Jaipur this afternoon. He is also scheduled to meet the Governor Haribhau Bagde and Chief Minister Bhajanlal Sharma. Extensive preparations have been made to make the visit of the US Vice President historic and memorable. Special security and traffic arrangements have been made in the city in view of this tour. JITENDRA DWIVEDI, AKASHWANI NEWS, JAIPUR."***

**<><><> CB/JITENDRA DWIVEDI/JAIPUR/MAIL/0335 HRS**

**SANJIO EP-1 21/04/2025**

**NADDA- HEALTH**

Union Health Minister J P Nadda has said that providing affordable and quality healthcare to every poor person in the country is a priority of the central government. Mr Nadda said this while chairing a breakaway session titled "Promoting Swasth Bharat through Ayushman Bharat PM Jan Arogya Yojana and Ayushman Arogya Mandir" during the Cvil Services Day celebrations in New Delhi today. Mr Nadda highlighted that the government's expenditure on healthcare has increased from 29 percent in 2014 to 48 percent now leading to decline in out-of-pocket expenditure of people. He stated that screening of communicable and non-communicable diseases in Ayushman Arogya Mandir and expanding the package of services has helped in providing preventive and promotive healthcare. The Health Minister said that health facilities are being encouraged to undertake self-assessment under the Indian Public Health Standards 2022 and National Quality Assurance Standards. He stated that while there has been a tremendous progress in healthcare in the last 10 years, the government is committed towards providing affordable, accessible, equitable and quality healthcare for all.

Speaking on the occasion, Member, Health, NITI Aayog Dr V K Paul highlighted that due to the implementation of AB PMJAY, the out-of-pocket

expenditure has decreased from 64 percent  in 2013-14 to 39.4% in 2021-22.

**<><> Anand 2051**

**VISHNU MP-II**

**22.04.2025**

**TRUMP - HARVARD**

The Harvard University filed a federal lawsuit against the Trump administration to block billions of dollars in proposed funding cuts. The suit, filed yesterday, is part of a feud that escalated last week when the elite institution rejected a list of demands that the Trump administration said was designed to curb diversity initiatives and fight anti-semitism at the school.

Harvard's president, Alan M. Garber, said in a letter to the university community that the consequences of the government's overreach would be severe and long-lasting. He noted that the funding freeze had already impacted critical research, including studies on pediatric cancer, Alzheimer’s disease, and Parkinson’s disease.

The White House has not yet commented on the lawsuit.

**<><><> SUDHIR/NET/0414 HRS**